www.aksharamtelugudaily.com
సుఫల
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
సోమవారం 15, జూలై 2024 పేజీలు : 3

# పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

- గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా.. మేం రోగులను ఆదుకుంటున్నాం
- ఎల్ఓసిల ద్వారా 120మందికి పైగా రూ.కోటి వరకు అందజేత
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో 132 మందికి రూ.32.66లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్) కూసుమంచి:** పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని 132 మందికి రూ.32,66,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా

మిగతా2 లో..

# గురుకుల సమస్యలు పరిష్కరించాలి



**ఖమ్మం/వైరా (అక్షరంన్యూస్):** గురుకులాల పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సొంత భవనాలు లేక సౌకర్యాలు సక్రమంగా లేక విద్యార్థులు పేద విద్యార్థులు అవస్థలు పడుతున్నారని సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రివర్గం గురుకుల విద్య సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వైరా మండలం పరిధిలోని రెబ్బవరం లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సిపిఎం మండల కార్యదర్శి తోట

- సొంత భవనాలు నిర్మించాలి
- రెబ్బవరం గురుకుల పాఠశాలలో సమస్యలతో సతమతం అవుతున్న విద్యార్థులు
- ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేసి త్రాగునీరు అందించాలి
- పురుగుల బియ్యంతో అన్నం తినలేక పోతున్న విద్యార్థులు
- అధికారుల పర్యవేక్షణ చేయాలి
- గురుకుల పాఠశాల ను సందర్శించిన సిపిఎం బృందం
- సమస్యల పై వివిధ శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలు పరిష్కరించాలి కోరిన సిపిఎం నేత భూక్యా వీరభద్రం

మిగతా2 లో..

# కొత్తగూడెంలో పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు



- అర్హత లేకపోయిన ఎండీ, సర్జన్, ఇతర ప్రత్యేక వైద్యుల పేర్లు
- చిన్న జబ్బుకే 10 రకాల టెస్టులంటూ రోగుల జేబులు గుల్ల
- అమ్మతనాన్ని అభాసు పాలు చేస్తూ.. డబ్బులిస్తే నొప్పిలేకుండా సాధారణ కాన్పు అంటూ ప్రచారం
- కార్పొరేట్ స్థాయి వైద్యం అంటూ..కనీస సౌకర్యాలు కల్పించకుండానే నిరుపేదలను అందిన కాడికి దోచుకుంటున్న వైనం..
- కొత్తగూడెంలోని దాదాపు అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రభుత్వ వైద్యులే మకాం
- చూసి చూడనట్లు వదిలేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

4లో..

భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ అక్షరం న్యూస్

ఆరోగ్యం క్షీణించి ఆఖరి ప్రయత్నం ఏదైనా ఉందంటే దేవుడితో సమానమైన డాక్టర్ పైనే అన్ని ఆశలు పెట్టుకుంటారు. ఎందుకంటే.. కనపడని దేవుడు కన్నా.. కనిపించే దేవుడు వైద్యులు అంటుంటారు. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రయివేటు ఆస్పత్రుల వైద్యుల నిర్వాకం దీనికి భిన్నంగా ఉంది. మాములు జ్వరాలకు కూడా వేల రూపాయలు దండుకుంటు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుపేదలు వైద్యం కోసం నమ్మి ఆస్పత్రికి వస్తే తోచిన కాడికి దోచుకుని... ఆఖరికి చేతులెత్తేస్తున్నారు.

### జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రయివేటు ఆస్పత్రులు

జిల్లా కేంద్రంలో కార్పొరేట్ స్థాయి వైద్యం అంటూ రోజురోజుకు పుట్టగొడుగుల్లా ప్రయివేటు ఆస్పత్రులు వెలుస్తున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించకుండానే లక్షలు బిల్లులు వేసి సామాన్య ప్రజల జేబులు దోచేస్తున్నారు. వైద్యం పై కనీస అవగాహన లేని వ్యక్తులు వైద్యాన్ని కాసుల పంటగా భావిస్తున్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం అంటూ ఒక ట్యాగ్ తగిలించి యథేచ్ఛగా మెడికల్ మాఫియాను నడుపుతున్నారు. వైద్యాన్ని సేవగా భావించాల్సిన సదరు వైద్యులు యాజమాన్యం కనుసన్నల్లోనే పనిచేస్తూ వీరి జేబులు నింపే పనిలో పడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రమైన కొత్తగూడెం పాల్వంచ పట్టణాల్లో సుమారు 200లకు పైగా చిన్న తరహా ,కార్పొరేట్ స్థాయి ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. ఇందులో హోమియోపతి, అల్లోపతి, ఆయుర్వేదం, ఫిజియోథెరపీ ప్రైవేటు ఆసుపత్రులున్నట్లు అంచనా. కొన్ని చోట్ల ఆర్ ఎంపీలు, పిఎంపిలు డాక్టర్ల అవతారం ఎత్తి వైద్యం చేస్తున్నారు. వీరు కూడా ప్రయివేటు ఆసుపత్రులకు గిరాకీ తెచ్చే సాధనాలు.. వీరిని మచ్చిక చేసుకుని కొత్తగూడెం నుంచి మొదలు ఖమ్మం, హైదరాబాద్ లాంటి నగరాలకు చెందిన కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఆర్ఎంపీలకు రోగిని రిఫర్ చేస్తే కమిషన్ ఎర చూపి సదరు రోగి నుంచి భారీ మొత్తంలో వైద్య ఖర్చుల కింద దోచుకుంటారు. ఇక కొత్తగూడెం పట్టణంలో వెలిసిన ప్రతి ప్రయివేటు ఆస్పత్రిలో.... ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లే వైద్యులుగా దర్శనమిస్తుంటారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చూపించని నైపుణ్యం ప్రయివేటు ఆస్పత్రిలో చూపిస్తాం అంటూ... ఆయా ఆస్పత్రుల నిర్వహకులతో చేతులు కలిపి లక్షల్లో జీతాలు దండుకుంటున్నారు.

### టెస్టులు ,మందులు మా దెగ్గరే కొనాలి

వైద్యం కోసం ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లిన రోగులకు వింత అనుభవం ఎదురవుతుంది. డాక్టర్ మందుల చిటి మీద రాసిన టెస్టులు ఫలానా ల్యాబ్ లోనే చేపించుకోవాలి, లేకపోతే రోగ నిర్ధారణ సరిగ్గరాలేదు అని మళ్ళీ టెస్టులు అంటూ తిప్పుకుంటారు.

# కొత్తగూడెంలో పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే సదరు వైద్యుడు రాసే మందులు అక్కడి మెడికల్ షాపు లోనే కొనాలి...లేక పోతే కంపెనీ తేడా వల్ల మందులు పని చేయలేదని మొఖం చాటేస్తారు. ఇలా కొందరు డాక్టర్లు సొంతంగా క్లినిక్ లను ఏర్పాటు చేసుకుని, అక్కడే ల్యాబ్, అక్కడే మెడికల్ షాప్ పెట్టుకుని వైద్యాన్ని అపహాస్యపాలు చేస్తున్నారు. కొందరైతే ప్రయివేటు ల్యాబ్ లతో ఒప్పందాలు చేసుకుని కమిషన్లకు కక్కుర్తి పడి టెస్టుల పేరుతో రోగులను ల్యాబ్ లకు పంపి టెస్టుల పేరుతో ల్యాబ్ ల నుంచి కమీషన్లు దోచుకుంటున్నారు.



**అమ్మ తనాన్ని అభాసుపాలు చేస్తున్న గైనకాలజిస్టులు**

మాతృత్వం అనేది మహిళలకు గొప్ప వరం లాంటిది. ఈ మధురమైన క్షణాల కోసం వివాహమైన ప్రతి మహిళ ఎన్నో కలలు కంటుంది. అలాంటి పవిత్రమైన అమ్మతనాన్ని వ్యాపారంగా మార్చుకున్న వైద్యులు ...గర్భవతి మహిళ తమ క్లినిక్ కి వచ్చింది అంటే చాలు ఇక నెల రోజుల ఆస్పత్రి మయింటెనెన్స్ వచ్చి పడ్డట్లే. సాధారణ కాన్పు అయ్యే చాన్స్ ఉన్నా ,చెయ్యరు ఎందుకంటే అక్కడ డబ్బులు మిగలవు. ఇక ఇప్పుడు కొత్తగూడెం పట్టణంలో పెద్ద పెద్ద హోర్డింగులు వెలుస్తున్నాయి... సాధారణ కాన్పు ..నొప్పి లేకుండా కాన్పు అంటూ ప్రచారాలు జోరందుకున్నాయి. అంటే వారు అడిగిన డబ్బులిస్తే మాత్రం సాధారణ కాన్పు చేస్తారన్నమాట. మామూలుగా ఐతే సాధారణ కాన్పు చేస్తే సుమారు 10వేల ఖర్చు ,రెండు రోజుల్లో ఇంటికి పంపుతారు. కానీ ఇప్పుడు చెప్పే నయా సాధారణ కాన్పు వ్యవహారంలో లక్షా యాభై వేలు సమర్పిస్తే ఎలాగైనా గ్యారెంటీ గా సాధారణ కాన్పు చేస్తాం అని ప్రచారం చేస్తు అమ్మ తనాన్ని అభాసు పాలు చేస్తున్నారు. అంటే డబ్బులిస్తే ఒకలా డబ్బులు తక్కువగా ఇస్తే ఇంకోలా అన్నట్లు వ్యవహరిస్తున్న వైద్యుల నిర్వాకం పై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇక కొన్ని చోట్ల ఆస్పత్రులను నెలకొల్పేందుకు కావాల్సిన సదుపాయాలు, వైద్య శాఖ విధించే నిబంధనలు కూడా లేవని పలువురు తెలుపుతున్నారు. ఏది ఏమైనా ప్రయివేటు ఆస్పత్రుల దోపిడీ పట్ల వైద్య ఆరోగ్య శాఖకు అంతా తెలిసిన చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# జ్వలించే కాగడాలు భగత్సింగ్, చేగువేరాలు..



**- మాజీ పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి రవి**

**ఖమ్మం /తల్లాడ జూలై 14 (అక్షరంన్యూస్):** మరణించిన వంద సంవత్సరాలు కావొస్తున్న భగత్సింగ్, చేగువేరాల జీవితాలు ప్రతీక్షణం స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి రవి. పి.వై.ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులలో రెండవ రోజు 'యువ కిశోరాలు' అంశంపై వారు మాట్లాడుతూ.. అతి చిన్న వయసులోనే వారు సమాజంవైపు తమ ఆలోచనలు మళ్ళించారని, సమాజం కోసం, వ్యవస్థలో మార్పుకోసం ప్రాణాలను ఫణంగా పెట్టడానికి ఒక్క క్షణం కూడా ఆలోచించలేదన్నారు. నేటి యువతకు సామాజిక స్పృహను దూరం చేయడానికి అనేక వష సంస్కృతులు, మత్తు - మాదక ద్రవ్యాల అలవాట్లను పెంచి పోషిస్తున్నారని, వీటిని ఎదిరించడంలో యువత పాత్ర కీలకంగా వ్యవహరించి యువత పెడదోవపట్టకుండా చూడాలన్నారు. భావజాల ప్రచార ప్రధాన వేదిక సోషల్ మీడియాలి రాయల నాగవర్ధన్. జర్నలిస్టు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా తర్వాత ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేయడంలో సోషల్ మీడియా అత్యంత బలమైన సాధనంగా మారిందన్నారు లిజర్నలిస్టు నాగవర్ధన్ రాయల. 'సోషల్ మీడియా - సమాజంలి' అంశంపై ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియా రెండంచులా పదును కలిగి ఉన్నదనీ, మనిషి రోజువారీ విషయాలు మొదలుకొని విస్తృత విజ్ఞాన శోధనకు ఈ ఉపయోగపడుతున్నదని వివిధ భావజాలాల ప్రచారానికి నేరుగా ప్రజలను చేరుకోవడానికి బలమైన సాధనంగా సోషల్ మీడియా ఉన్నదన్నారు కానీ నేడు ప్రత్యేక పరిస్థితుల్లో అబద్దాల ప్రచారానికి కోట్లాదిమంది ప్రజలను పక్కదారి మళ్లించడానికి వాస్తవాలనుండి భ్రమల్లో ఉంచడానికి వాడుకుంటున్నారు వీటి పట్ల యువకులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉంది ప్రతి ఒక్కరు తమ ముందున్న విషయాలను వాస్తవాల ఆధారంగా సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎల్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కేఎస్ ప్రదీప్, వి.అజయ్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఎం రవికుమార్, సహాయ కార్యదర్శిలు ఎన్ వి రాకేష్, ఈశ్వర్, కోశాధికారి వాసం బుచ్చిరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్, ప్రేమ్ సింగ్, మంద సురేష్, కురసా రామకృష్ణ, బి ఎస్ కృష్ణ, గణేష్, రంగయ్య, మోహన్, సుందర్, తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం..

(మొదటి పేజీ తరువాయి)



ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రోగులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. మన ప్రభుత్వం వచ్చాక .. పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన 120 మందికి పైగా అనారోగ్య బాధితులకు ఎల్ వోసీల ద్వారా రూ. కోటికి పైగా ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో కాంగ్రెస్ మండలాధ్యకులు కళ్లెం వెంకటరెడ్డి, బెల్లం శ్రీను, మట్టే గురవయ్య, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు తమ్మినేని నవీన్, బజ్జూరి వెంకట రెడ్డి, మదాసు ఉపేందర్, హాఫీజుద్దీన్, మద్ది మల్లారెడ్డి, భుజంగ రెడ్డి, భీష్మాచారి, పెండ్ర అంజయ్య, రామిరెడ్డి, నాగేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)





నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్ తో కలిసి సందర్శించారు, 750 మంది బాలికలు ఉన్నా సొంత భవనం లేక సమస్యలు తాండ విస్తున్నాయని, సరిపోను మరుగుదొడ్లు లేదని, పురుగుల బియ్యం తో అన్నం పెడుతున్నారని బాలికలు ఆవేదన వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు, తాగునీరు ఆర్.ఓ.ఆర్ వాటర్ ప్లాంట్ చెడిపోయే 6 నెలలు అవుతున్న ఇప్పటివరకు మరమ్మతులు చెపటలేదని, వెంటనే అధికారులు వాటర్ ప్లాంట్ బాగు చేసి విద్యార్థులకు మంచినీరు అందించాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సివిల్ సప్లై ద్వారా పాఠశాలలకు సరఫరా చేస్తున్న పురుగులు పట్టిన దొడ్డు బియ్యం భోజనం పెట్టడం సరైనది కాదని, వెంటనే పురుగుల బియ్యాన్ని వెనక్కి పంపాలని, సన్న బియ్యం సరఫరా చేయాలని స్థానిక వైరా తాహాశీల్దార్ ను కోరారు, సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు, వీధిలైట్లు లేక రాత్రిపూట పురుగులు , పాములు వస్తున్నాయి అని విద్యార్థులు తెలపగా వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ భూక్యా వీరభద్రం ఫోన్ చేసి వీధి లైటు ఏర్పాటు చేయాలని కోరారు. రెండు రోజులు ఏర్పాటు చేస్తామని పంచాయతీ కార్యదర్శి హామీ ఇచ్చినట్లు తెలిపారు, విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మాలతి ఫోన్ ద్వారా త్వరగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు, ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న గురుకుల పాఠశాలల సమస్యలపై జిల్లా అధికార యంత్రాంగం పర్యవేక్షణ చేయాలని సమస్యల పరిష్కారాన్ని కృషి చేపట్టాలని డిమాండ్ చేశారు, ప్రిన్సిపాల్ వార్డెన్ సిబ్బందితో, సమావేశం నిర్వహించారు. మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, స్థానికంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించాలని కోరారు, గురుకుల నేలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం , సంబంధించిన అధికారులకు స్పందించకపోతే ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు, ముఖ్య వీరభద్రంతోపాటు పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరావు మండల కార్యదర్శి సభ్యులు తుము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ రింగురోడ్డు డ్రైనేజీ నిండిపోతున్న.. పట్టించుకోని అధికారులు





**- పల్లె ప్రకృతి వనంలో ఎండిపోయిన చెట్లు..**
**- పర్యవేక్షణ లేకపోవడంతో వర్షపు నీటితో నిండిన పల్లె ప్రకృతి వనం..**
**- దోమలు స్వైరవిహారంతో అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు..**

**ఖమ్మం/ తల్లాడ జూలై 14 (అక్షరంన్యూస్):** తల్లాడ రింగురోడ్డులో వర్షపు నీరు డ్రైనేజీ నుండి రోడ్డుపై పారుతున్నప్పటికీ తల్లాడ మండల అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. నిత్యం వేలాదిగా వాహనాలు వస్తుండటంతో పాటు స్థానికులు ఆ రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. మండలానికి ప్రధాన కేంద్రంగా ఉన్న రింగ్ రోడ్డు లోనే ఈ దుస్థితి నెలకొంది. ఈ రోడ్డుపై నిత్యం మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు వస్తున్నప్పటికీ మండల అధికారుల్లో మాత్రం చలనం శూన్యం. అదేవిధంగా డివైడర్ లేకపోవడంతో అనేక ప్రమాదాలు ఇటీవల కాలంలో జరిగాయి. దీంతో మండల అధికారులు తూతూమంత్రంగా డివైడర్ మధ్యలో పూలకుండీలను పెట్టి చేతులు దులుపుకున్నారు. కనీసం ప్రమాద హెచ్చరిక, సూచిక బోర్డులు పెట్టకుండా పూలకుండీలు పెట్టి మసి పూసి మారేడు కాయచేసిన సందంగా చేస్తున్నారు. రింగు చుట్టు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు కనిపించకుండా పిచ్చి మొక్కలు మాత్రం ఏపుగా పెరిగి పెరగటంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. వర్షాలు వచ్చినప్పుడు రింగ్ రోడ్డు చుట్టూ భారీగా వరద నీరు చేరుతుండటంతో పాటు ఆ ప్రాంతంలో నీరు నిల్వ ఉండటంతో డ్రైనేజీ గుంత కనిపించక అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మండల కేంద్రానికి పట్టుకొమ్మగా ఉన్న రింగురోడ్డుని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు మంజూరు చేస్తున్నప్పటికీ ఆ నిధులను ఏం చేస్తున్నారు తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. అంతేకాకుండా తల్లాడ మేజర్ పంచాయతీలో పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలన్ని ఎండిపోయాయి. పల్లె ప్రకృతి వనం వర్షపు నీటితో నిండి ఉంది. అయినా కూడా అటువైపు అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. నర్సరీ నుండి వేల సంఖ్యలో పంచాయతీ మొత్తం మొక్కలు నాటితే అవి ఇప్పటివరకు నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. సరైన నీరు వాటికి ఏర్పాట్లు చేయకపోవడంతో చెట్లు విరిగి కనిపించడం లేదు. కేవలం అక్కడక్కడ మాత్రమే చెట్లు మొక్కలు కనిపిస్తున్నాయి. లక్షలు హెచ్చించి పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసినప్పటికీ దాన్ని మాత్రం ప్రజలకు అందుబాటులో తేవటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటీవల కాలంలో రెండు రోజుల క్రితం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీదుగా ఓ వెంచర్ లొ మొక్కలు నాటించారు. హరితహారంలో నాటిన మొక్కల్లాగానే వీటిని కూడా పట్టించుకుంటారో లేరోనని ఆందోళనలో ప్రజలు ఉన్నారు. హరితహారం, వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వాలు లక్షలాది రూపాయల వెచ్చించి మొక్కలు నాటాలని ఊరూరా ప్రచారంతోపాటు నిధులను సమకూరుస్తుంటే మండల అధికారులు తీరువల్ల ఆ పథకాలు అభాష్ పాలు అవుతున్నాయి. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న తల్లాడ మండల అధికారులపై విచారణ చేసి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.





# జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించిన కాంగ్రెస్ మండల నాయకులు



**ఖమ్మం/ తల్లాడ జూలై 14 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం పరామర్శించారు. ఇటీవల కృష్ణమూర్తి అనారోగ్యానికి గురికావడంతో, కొమ్మినేని ప్రభాకర్ రావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం కృష్ణమూర్తి కుమారుడితో కొద్దిసేపు మాట్లాడారు. దిరిశాల నరసింహారావు సొసైటీ చైర్మన్ వీరభద్రరావు,,కలిసేందుకు వచ్చిన మండల నాయకులను పేరుపేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ , కొమ్మినేని ప్రభాకర్ రావు, గణేష్ల రవి విద్యాసాగర్ రావు జక్కంపూడి కిషోర్ సామినేని రామ అప్పారావు, , అన్నం కోటిరెడ్డి వెంకటేశ్వరరావు, అనుమోలు బుద్ధి సాగర్, జక్కంపూడి రమేష్ నల్లమోతు కిషోర్ మాగంటి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.





## మైసమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిఎం నరేంద్ర సుధాకర్ రావు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 14 అక్షరం న్యూస్:**దఆర్జి-3 జిఎం కార్యాలయంలో మైసమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్జి-3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు..మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో సకల సంపదలతో సుభిక్షంగా వర్ధిల్లాలని జీఎం నరేంద్ర సుధాకర్ రావు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, ఆర్జి-3 బొలెరా వాహన యజమానులు,డ్రైవర్ లు,రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా శ్రీధర్ వీణ పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం/తల్లాడ జూలై 14 (అక్షరంన్యూస్) ఖమ్మం రూరల్ :** వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబటి సుబ్బారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అంబటి ఈశ్వర్ ఆధ్వర్యంలో అక్కడి వృద్ధులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా దయాకర్ రెడ్డి హాజరయ్యారు. టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలతో పాటు నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో దోమలు వ్యాప్తి చెంది, అనారోగ్యానికి గురిచేస్తాయన్నారు. కావున వాటిని తొలగించడంతో పాటు ఇంటి పరిశర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ, వైద్యశాఖలు నిత్యం గ్రామాల్లో పర్యటించి, ప్రజలను చైతన్య పరచడంతో పాటు వారి సేవలను అందించాలని సూచించారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన తండ్రి,కుమారులను ప్రత్యేకంగా అభినందించారు.

## మొక్క పోచమ్మ తల్లికి పూజలు చేసిన తల్లాడ ఎస్సై



**ఖమ్మం/ తల్లాడ జూలై 14 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామంలో మొక్క పోచమ్మ తల్లికి తల్లాడ ఎస్సై కొండలరావు ఆదివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బోనాలు సందర్భంగా ఎస్సై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాకుండా నరసింహారావుపేట, అన్నారుగూడెం, గోపాలపేట గ్రామాలకు చెందిన పలువురు భక్తులు పూజలు చేశారు. అమ్మవారికి బోనాలు సమర్పించి తీర్థప్రసాదాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సూదా నరసింహారావు, కానిస్టేబుల్ బాలాజీ తదితరులు ఉన్నారు.